# చదువు

గ్రామ, వార్డు సచివాలయ పరీక్షల ప్రత్యేకం



ఇండియన్ పాలిటీ

పబ్లిక్ పాలసీ

# పాలన విధానాలకు పద్ధతులున్నాయ్!

**గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పరిపాలనలో ప్రత్యక్షంగా పాల్గొంటారు. అందుకే వీరికి ప్రభుత్వం విధాన నిర్ణయాలను ఏ విధంగా తీసుకుంటుందో అవగాహన అవసరం. పబ్లిక్ పాలసీని ప్రభావితం చేసే అంశాలు, రూపకల్పనలో భాగస్వాములయ్యే సంస్థలు, వాటిని అమలు చేసే తీరు తదితర వివరాలను అధ్యయనం చేయాలి. ప్రభుత్వ విధానం అంటే పాలనకు సరైన కార్యాచరణను నిర్ణయించడం. ఈ ప్రక్రియ వివిధ దశల్లో విభిన్న పద్ధతుల్లో జరుగుతుంది.**



ప్రజలకు సరైన పరిపాలనను అందించేందుకు నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా అనేక ప్రత్యామ్నాయాల నుంచి ఒక కార్యాచరణ సరళిని ప్రభుత్వం ఎంపిక చేయడాన్ని 'ప్రభుత్వ విధానం' (Public Policy) అంటారు. వీటి ఆధారంగానే ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు తెలుస్తుంది.

## ప్రభావితం చేసే అంశాలు

● దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు ● ఉద్యోగస్వామ్యం, ప్రభావ వర్గాలు, రాజకీయ పార్టీలు ● రాజ్యాంగ స్ఫూర్తి, నియమాలు ● ప్రజల సామాజిక విలువలు, నమ్మకాలు, సంప్రదాయాలు ● వివిధ అంశాలపై న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు ● వివిధ అంతర్జాతీయ పరిణామాలు ● ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థల విధానాలు ● ఐక్యరాజ్య సమితి, కామన్వెల్త్ కూటమి, జీ-20, సార్క్ కూటమి విధానాలు, ప్రకటనలు

## రూపకల్పన దశలు

భారతదేశం లాంటి భిన్నత్వంలో ఏకత్వం గల సమాజంలో ప్రభుత్వ విధాన రూపకల్పన సంక్లిష్టంగా ఉంటుంది. సమాజ నిర్మాణం, రాజ్యాంగ విలువల మధ్య ఉండే వైరుధ్యాలు ప్రభుత్వ విధానాల రూపకల్పనలో అనేక సవాళ్లను ఎదుర్కొంటాయి. మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో ప్రభుత్వ విధానాలు రూపొంది అమలవుతున్నాయి.



**1) సమస్యల గుర్తింపు దశ:** ✦ ప్రభుత్వ విధాన రూపకల్పనకు అవసరమయ్యే సమస్యలను గుర్తించడాన్ని ప్రాథమిక దశగా పేర్కొంటారు. సాధారణంగా శాసనసభ చర్చలు, రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో; వివిధ వర్గాలు, వ్యవస్థలు, సంస్థల డిమాండ్లలో సమస్యలను వ్యక్తీకరిస్తారు.

**ఉదా:** మన దేశంలో మహిళలు, బాలల సంరక్షణ ప్రగతి కోసం కింది చట్టాలను రూపొందించారు.

◆ సతీసహగమన నిషేధ చట్టం - 1829 ◆ హిందూ వితంతు పునర్వివాహ చట్టం - 1856 ◆ బాల్య వివాహాల నిరోధక చట్టం (శారదా చట్టం) - 1929 ◆ మహిళల, బాలికల అక్రమ వ్యాపార నిషేధ చట్టం - 1956 ◆ వరకట్న నిషేధ చట్టం - 1961 ◆ గృహ హింస నిరోధక చట్టం - 2005 ◆ బాలలపై లైంగిక దాడుల నియంత్రణ చట్టం (POSCO) - 2012 ◆ నిర్భయ చట్టం - 2013

**2) విధాన ప్రత్యామ్నాయాల అన్వేషణ:** ఈ దశలో ప్రభుత్వానికి సంబంధిత శాఖల అధికారులు, సచివాలయ విభాగాలు కొన్ని సూచనలు, ప్రత్యామ్నాయ మార్గాలను తెలియజేస్తాయి. వీటిని విశ్లేషించి వాటి ప్రభావం, వ్యయాలను అంచనావేస్తారు.

**ఉదా:** దేశంలో అక్షరాస్యతను సాధించడంతోపాటు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచేందుకు కిందివాటిని రూపొందించారు.

◆ నూతన జాతీయ విద్యావిధానం - 1986 ◆ ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ - 1987 ◆ జాతీయ అక్షరాస్యతా ప్రచార దళం - 1988 ◆ సర్వశిక్షా అభియాన్ - 2001 ◆ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం - 2009

**3) ఎంపిక దశ:** కేంద్ర, రాష్ట్ర మంత్రి వర్గాలు విధాన ప్రత్యామ్నాయాలను చర్చించి అందులో తక్కువ వ్యయం, నిర్దిష్ట లక్ష్య సామర్థ్యం గల వాటిని ఎంపిక చేస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వాల్లోని భాగస్వామ్య పార్టీలు విధాన నిర్ణయాల ద్వారా జరిగే రాజకీయ ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నాయి.

**ఉదా:** ◆ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం - 2005 ◆ పట్టణ ఆస్తుల గరిష్ఠ భూపరిమితి చట్టం - 1976

**4) రూపకల్పన దశ:** ప్రభుత్వ విధానాలను చట్టాలు, తీర్మానాలు, విధాన నిర్ణయాల ద్వారా చట్టసభలు ఆమోదిస్తాయి. ఈ ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీలు, ప్రభావ వర్గాలు, పౌర సమాజ సంస్థలు విధాన నిర్ణయాలపై వివిధ స్థాయిల్లో చర్చించి, ప్రజలను చైతన్యపరుస్తూ నూతన చట్టాలను రూపొందిస్తాయి.

**ఉదా:** ◆ రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సందీప్ పాండే కృషి ఫలితంగా రూపొందిన జాతీయ సమాచార హక్కు చట్టం - 2005 ◆ అన్నాహజారే నాయకత్వంలోని పౌర సమాజం కృషి ఫలితంగా రూపొందిన జాతీయ లోక్‌పాల్ చట్టం - 2014

**5) అమలు దశ:** ప్రభుత్వ విధాన రూపకల్పన బాధ్యతను సంబంధిత పాలనా శాఖలు నిర్వహిస్తాయి. దీనికి సమగ్ర నియమ నిబంధనలు రూపొందించి లబ్ధిదారులకు విధాన ప్రయోజనాలు అందేలా చూస్తాయి. సాంఘిక సంక్షేమ విధానంలో భాగంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్; గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తారు. వీటి అమలుకు ప్రభుత్వం వనరులు, మార్గదర్శకాలు, బడ్జెట్‌ను సమకూరుస్తుంది. మన దేశంలో ప్రభుత్వ విధాన రూపకల్పన, అమలు వేర్వేరు సంస్థలు చేపడుతున్నాయి.



బంగారు సత్యనారాయణ

**ఉదా:** జాతీయ ప్రణాళికా సంఘం 1950లో ఏర్పడి అభివృద్ధి ప్రణాళికలు - విధానాలు రూపొందిస్తే, వాటి అమలును సంబంధిత శాఖలు చేస్తాయి. కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే విధానాలు, ప్రణాళికలు జాతీయ ప్రణాళికా సంఘం ఆమోదంతోనే జరుగుతాయి. నరేంద్ర మోదీ ప్రభుత్వం జాతీయ ప్రణాళికా సంఘాన్ని 'నీతి ఆయోగ్'గా మార్చింది.

**6) అమలు పర్యవేక్షణ దశ:** ప్రభుత్వ విధానాల అమలును ఉన్నత, మధ్యస్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు. దీనివల్ల విధానాల స్వభావంలో లేదా వాటి అమలుకు సంబంధించిన నియమ నిబంధనల్లో లోపాలుంటే వాటిని సవరించవచ్చు.

**7) మూల్యాంకన దశ:** ప్రభుత్వ విధానాలను అమలు చేసిన తర్వాత విధాన మూల్యాంకనం ఉంటుంది. దీని ద్వారా విధాన పరిధి, విస్తరణ లేదా అనుబంధ విధానాల రూపకల్పన జరుగుతుంది.

**ఉదా:** 1952 అక్టోబరు 2న ప్రారంభమైన సమాజాభివృద్ధి కార్యక్రమం (CDP); 1953 అక్టోబరు 2న ప్రారంభమైన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం (NESS)లపై అధ్యయనం కోసం 1957 జనవరి 16న బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించారు. ఈ కమిటీ మూడంచెల పంచాయతీరాజ్ విధానాన్ని సిఫార్సు చేసింది. ఇది ప్రభుత్వ భూసేకరణ విధానంపై మూల్యాంకనం జరిపి ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణలో కొన్ని మార్పులు చేసింది.

## రూపకల్పన సంస్థలు

### పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలు

ఆర్టికల్ 79 ప్రకారం భారతదేశంలో అత్యున్నత శాసన నిర్మాణ సంస్థ పార్లమెంటు. ఇది దేశానికి అవసరమైన ముఖ్య విధానాలను రూపొందించి, చట్టాలుగా మారుస్తుంది.

**ఉదా:** ◆ అస్పృశ్యత నేర నిషేధ చట్టం - 1955 ◆ పౌరహక్కుల పరిరక్షణ చట్టం - 1976 ◆ వన్యప్రాణి సంరక్షణ చట్టం - 1972 ◆ జలకాలుష్య నివారణ చట్టం - 1974 ◆ బాలకార్మిక నిషేధ చట్టం - 1986 ◆ ఆర్టికల్ 168 ప్రకారం రాష్ట్ర స్థాయిలో అత్యున్నత శాసన నిర్మాణ సంస్థ శాసనసభ. ఇది రాష్ట్రానికి అవసరమైన విధానాలను రూపొందించి, చట్టాలుగా మారుస్తుంది.

**ఉదా:** రాష్ట్ర శాసనసభ 2002లో నీరు, భూమి, చెట్ల పరిరక్షణ చట్టం; ఆంధ్రప్రదేశ్ ధూమపాన నిషేధ ప్రజారోగ్య పరిరక్షణ చట్టాలను రూపొందించింది.

### కేంద్ర, రాష్ట్ర కేబినెట్

కార్యనిర్వాహక పరంగా విధాన రూపకల్పనలో కేబినెట్ కీలకపాత్ర పోషిస్తుంది. అన్ని ముఖ్యమైన విధానాలు పరిశీలించి, ఆమోదించిన తర్వాతే అమల్లోకి వస్తాయి. కేబినెట్, దాని సబ్ కమిటీలు విధాన రూపకల్పన యంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తాయి. జాతీయ స్థాయిలో ప్రధాని నాయకత్వంలోని కేంద్ర కేబినెట్, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రుల నాయకత్వంలోని రాష్ట్ర మంత్రిమండళ్లు విధాన రూపకల్పనలో కీలకపాత్ర వహిస్తాయి.

### ప్రధానమంత్రి – ప్రధాని కార్యాలయం

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రధానమంత్రి కీలకపాత్ర పోషిస్తూ ప్రభుత్వ విధానాలను రూపొందిస్తారు.





**ఉదా:** ◆ జవహర్‌లాల్ నెహ్రూ - అలీన విధానం ◆ ఇందిరా గాంధీ - బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు ◆ మొరార్జీ దేశాయ్ - నిరంతర ప్రణాళికలు ◆ రాజీవ్ గాంధీ - సాంకేతిక విప్లవం ◆ వి.పి. సింగ్ - అంతర్‌రాష్ట్ర మండలి ఏర్పాటు ◆ పి.వి. నరసింహారావు - నూతన ఆర్థిక సంస్కరణలు, భారత విదేశాంగ విధానంలో 'లుక్ ఈస్ట్' విధానం ◆ డాక్టర్ మన్మోహన్ సింగ్ - అమెరికాతో 123 పౌర అణు ఒప్పందం ◆ నరేంద్ర మోదీ - స్వచ్ఛ భారత్, జీఎస్‌టీ, ట్రిపుల్ తలాక్ విధానం రద్దు

### నీతి ఆయోగ్

ఇది రాజ్యాంగేతర సలహా సంస్థ. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షత వహిస్తారు. నీతి ఆయోగ్ వివిధ అభివృద్ధి పథకాలు, పంచవర్ష ప్రణాళికల రూపకల్పన, రాష్ట్రాల బడ్జెట్ విధానాల ఆమోదంలో కీలకపాత్ర పోషిస్తుంది.

### జాతీయాభివృద్ధి మండలి

విధానాల రూపకల్పన, సమన్వయంలో 'జాతీయాభివృద్ధి మండలి' ప్రధానమైంది. ప్రధాని అధ్యక్షుడిగా ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు సభ్యులుగా ఉంటారు. ఇది రాజ్యాంగేతర సంస్థ. జాతీయ ప్రణాళికల రూపకల్పనలో మార్గదర్శక సూత్రాలను నిర్ణయిస్తుంది. పంచవర్ష ప్రణాళికలను ఆమోదించి, వాటి అమలును సమీక్షించి, అవసరమైతే ప్రాధాన్యతలను మార్పు చేస్తుంది.

### కేంద్ర సచివాలయం

ఇది కేంద్ర పరిపాలనకు వెన్నెముక లాంటిది. దీనిలో అనేక మంత్రిత్వ శాఖలు, విభాగాలు ఉంటాయి. విధానాల రూపకల్పనలో కేంద్రమంత్రి మండలికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తుంది. కేంద్ర సచివాలయం అందించిన గణాంకాలు, ఆధారాలు, ఇతర సమాచారం బట్టి మంత్రిమండలి తన విధానాలను రూపొందిస్తుంది.

### రాష్ట్రస్థాయి

రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సచివాలయంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, కమిషనరేట్లు, డైరెక్టరేట్లు విధానాల రూపకల్పనకు అవసరమయ్యే ప్రాథమిక సమాచారాన్ని అందిస్తాయి. విధానాల అమల్లో నియమ నిబంధనలు రూపొందిస్తాయి. ముఖ్యమంత్రి కార్యాలయం, సాధారణ పరిపాలనా విభాగం విధానాల రూపకల్పనలో కీలకంగా వ్యవహరిస్తాయి.

## నో టీ స్ బో ర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

**ఎన్ఐఈలో టెక్నికల్ అసిస్టెంట్లు**

చెన్నైలోని ఐసీఎంఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ (ఎన్ఐఈ)... కాంట్రాక్టు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టు:** ప్రాజెక్టు టెక్నికల్ అసిస్టెంట్ (సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్) **ఖాళీలు:** 50 **అర్హత:** గ్రాడ్యుయేషన్ (సైన్స్)తోపాటు సంబంధిత రంగంలో మూడేళ్ల అనుభవం లేదా మాస్టర్స్ డిగ్రీ (సైన్స్) ఉత్తీర్ణత. **వయసు:** 30 సంవత్సరాలు మించకూడదు. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్/ ఈమెయిల్ **చివరితేది:** సెప్టెంబరు 23 **వెబ్‌సైట్:** www.nie.gov.in

**నైపర్ హైదరాబాద్**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (నైపర్), హైదరాబాద్... టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టులు:** ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సిస్టమ్ ఇంజినీర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తదితరాలు.
**ఖాళీలు:** టీచింగ్-18, నాన్ టీచింగ్-08 **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ, అనుభవం.
**ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్/ ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
**ఆన్‌లైన్ దరఖాస్తు:** ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 27 వరకు.
**హార్డు కాపీలను పంపడానికి చివరితేది:** అక్టోబరు 7
**వెబ్‌సైట్:** www.niperhyd.ac.in

### అప్రెంటిస్‌షిప్

**డీఆర్‌డీఓ**

డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ)... బెంగళూరు పరిశోధనా విభాగాల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్-80, గ్యాస్ టర్బైన్ రిసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్-150.
**విభాగాలు:** గ్రాడ్యుయేట్, టెక్నీషియన్, ట్రేడ్. **అర్హత:** సంబంధిత ట్రేడులు/ బ్రాంచుల్లో ఐటీఐ, ఇంజినీరింగ్ డిప్లొమా, ఇంజినీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత. **వయసు:** 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** అకడమిక్ మెరిట్, రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** సెప్టెంబరు 7 https://rac.gov.in/

### ప్రవేశాలు

**ఎనర్జీ మేనేజ్‌మెంట్‌లో పీజీ సర్టిఫికెట్**

చెన్నైలోని నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ప్రాంతీయ కేంద్రమైన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రొడక్టివిటీ... 2019-20 ఏడాదికిగానూ పీజీ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. **కోర్సు:** పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ప్రోగ్రాం **కాలవ్యవధి:** ఒక ఏడాది. **కోర్సు ప్రారంభం:** అక్టోబరు 7 **అర్హత:** ఇంజినీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత. **వయసు:** 30 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** అకడమిక్ మెరిట్, గేట్ స్కోరు, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ **చివరితేది:** సెప్టెంబరు 5 **వెబ్‌సైట్:** www.npcindia.gov.in

**అదిరేటి స్టైల్ మీదైతే..!**

ఫ్యాషన్ పదంలోనే అదోరకమైన ఆకర్షణ ధ్వనిస్తుంది. అందం, సృజనాత్మకత పట్ల ఆరాధన ఉన్న వాళ్లు అందులోనే జీవించడానికి అనువైన రంగం ఇది. మంచి వేతనాలతోపాటు, కీర్తిని తెచ్చిపెట్టే కెరియర్ గైడెన్స్ విశేషాల కోసం క్లిక్ చేయండి.. https://t.ly/98DKn

**చిరునవ్వులు చిందించే సాయం**

వివిధ తరగతుల్లో ఉన్న విద్యార్థులతోపాటు, విద్యాపరంగా ఇతరులకు సాయపడే వారికి కోల్గెట్ సంస్థ అందిస్తున్న స్కాలర్‌షిప్‌ల వివరాల కోసం క్లిక్ చేయండి... https://t.ly/D5Yzy

ప్రతిభ పేజీల్లో | గ్రామ, వార్డు సచివాలయ పరీక్షార్థుల కోసం | కేటగిరీ–1 పోస్టుల మోడల్ పేపర్

## Carburising flame is used to weld..

ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్ సెక్రటరీలు

### Model Questions

1. The most common mold material is (a mixture of sand, clay, and water).
A) green molding sand
B) dry molding sand
C) no bake molding sand
D) red molding sand

2. Solid Patterns, are generally used for
A) simpler shapes
B) low-quantity production
C) made of wood and are inexpensive
D) All of the above

3. A ________ is caused when the metal is unable to fill the mold cavity completely and thus leaves unfilled cavities.
A) cold shut B) misrun
C) shrinkage D) cold crack

4. Carburising flame is used to weld
A) copper, aluminium etc.
B) brass and bronze
C) brazing and soldering D) all of these

5. Ultrasonic welding equipment comprises
A) transducer B) sonotrode tip
C) both (A) and (B) D) None of the above

6. Which of the following defects occur when weld metal layer fail to fuse together?
A) Crack B) Slag inclusion
C) Incomplete fusion D) blow holes

7. Mechanical working processes are performed on metals
A) to achieve optimum mechanical properties in the metal
B) to improve the mechanical strength of the metal
C) to make metal dense D) all of the above

8. In forging tools, Flatters are used to
A) support the job
B) give smoothness and accuracy of the job
C) make threading on job D) bend the job

9. Which of the following is not disadvantage of hot working are
A) rapid oxidation B) poor surface finish
C) less tool life



D) mechanical properties of material obtained will not same as original material

10. Reciprocation of the cutting tool in shaping machines is accomplished by
A) Rack pinion mechanism
B) Crank and connecting rod mechanism
C) Cam and cam follower mechanism
D) Oscillating lever mechanism

11. The job reciprocates in
A) Shaping machine B) Planing machine
C) Slotting machine D) All of the above

12. The cold forming process in which a hardened tool is pressed against a work piece (using lathe) to produce a roughened surface with a regular pattern is
A) Knurling B) Spinning
C) Chamfering D) Roll forming

**Answers:** 1-A; 2-D; 3-D; 4-C; 5-C; 6-C; 7-D; 8-B; 9-D; 10-D; 11-B; 12-A.

- వై.వి. గోపాలకృష్ణమూర్తి